క్లుప్తంగా

అంధుల పాఠశాలకు చేయూత

వరంగల్: వరంగల్ ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులకు ఆదివారం ఉదయం పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం కోసం రూ.5వేల నగదు అందజేశారు. హనుమకొండ పద్మాక్షిరోడ్డులోని హనుమాన్ దీక్ష సేవాసమితి, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం అన్నదాన కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షుడు గందె కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కార్యవర్గ సభ్యులు దశరథ్‌కుమార్, గండ్రతి సుధాకర్‌లతో పాటు ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

యూనిటీ రన్ ర్యాలీ



కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ యూనిటీ రన్ ర్యాలీని ఆదివారం చేపట్టారు. కాజీపేట స్కౌట్ అండ్ గైడ్స్ కార్యాలయం ఎదుట మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, ఓబీసీ సికింద్రాబాద్ జోన్ ప్రెసిడెంట్ ఎ.సంతోష్‌కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కాజీపేట జంక్షన్ మీదుగా ఎలక్ట్రిక్ లోకోషెడ్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్స్, రేంజర్స్, రోవర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బెనిఫిట్స్ చెల్లించాలి

హన్మకొండ: రిటైర్డ్ ఉద్యోగులకు 2018 నుంచి పూర్తి స్థాయిలో పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల కావడం లేదని, ఈక్రమంలో వాటిని చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న అన్నారు. ఆదర్శ కాలనీలో అసోసియేషన్ నయీంనగర్ యూనిట్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నారాయణగిరి వీరన్న మాట్లాడుతూ 11వ పీఆర్‌సీకి సంబంధించిన ప్రయోజనాలను నగదు రూపంలో ఏకమొత్తంగా చెల్లించాలన్నారు. యూనిట్ అధ్యక్షుడు సముద్రాల రామాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోశాధికారి యాదగిరి, నాయకులు నన్నపునేని సంజీవరావు, రాజేశ్వరరావు, నరసింహస్వామి, శంకర్‌రావు, మల్లికార్జున్, మెరుగు బాబు, వీరస్వామి, ఎల్లగౌడ్, వజ్రమ్మ, గురుమూర్తి, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

4న అంబేడ్కర్ యువజన సంఘం మహాసభ

హన్మకొండ: హైదరాబాద్‌లో మార్చి 4న జరగనున్న అంబేడ్కర్ యువజన సంఘం మహాసభను విజయవంతం చేయాలని సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య పిలుపునిచ్చారు. హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ యువజన సంఘం మహాసభ కరపత్రాలను నాయకులు ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ దళిత, గిరిజనుల సమస్యలపై స్పందిస్తూ పరిష్కారం కోసం అంబేడ్కర్ యువజన సంఘం పోరాడుతోందని అన్నారు. కార్యక్రమంలో బొమ్మల అంబేడ్కర్, ఎ.రవీందర్, పి.సాంబయ్య, యాదల రవీందర్, బి.శ్రీనివాస్, దొమ్మటి ప్రవీణ్ కుమార్, విశ్వేశ్వర్, ఇమ్మడి కొమురయ్య, జగపతి పాల్గొన్నారు.

శ్వేతార్కుడికి నెయ్యితో అభిషేకం

కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో స్వామి వారికి అర్చకులు నెయ్యితో ఆదివారం అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన నెయ్యితో ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు సాయికృష్ణ శర్మ అభిషేకం చేసి దీపాలంకరణ పూజలు జరిపించారు. ఆలయ వ్యవస్థాపకుడు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి, రాధాకృష్ణ శర్మ, దేవులపల్లి సదానందం, శనిగరపు రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేదారేశ్వర ఆలయంలో అన్నదానం

మడికొండ: మహాశివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మడికొండలోని పెద్ద చెరువు కట్ట వద్ద ఉన్న కేదారేశ్వర స్వామి ఆలయంలోని స్వామివారికి ఐదు బావుల నీటితో అర్చకుడు మంత్రవాది వెంకటప్రసాద్ ఆదివారం అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో దువ్వ శ్రీకాంత్ - సరిత, పైడిపాల రఘుచందర్ - కవిత, దువ్వ కృష్ణ - మమత, దువ్వ సందీప్, సాయి, పవన్ సహకారంతో అన్నదానం చేశారు.

ఆహార కల్తీని అరికట్టాలి

ఖిలా వరంగల్: ఆహార కల్తీని అరికట్టేలా ఆహార కల్తీ నిరోధక శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్, లీగల్ మెట్రాలజీ, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య శాఖ, అగ్‌మార్క్, మునిసిపల్ కార్పొరేషన్‌లు ప్రముఖ పాత్ర పోషించాలని కన్స్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ (సీసీఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా సమాఖ్య అధ్యక్షుడు మొగలిచెర్ల సుదర్శన్ కోరారు. ఈమేరకు న్యూఢిల్లీలో సీసీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణితో కలిసి వినియోగదారుల రక్షణకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు



హన్మకొండ: సమ్మేళనంలో పెట్రోల్ పంపు బాలికల పాఠశాల పూర్వ విద్యార్థినులు



కాజీపేట అర్బన్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

హన్మకొండ: 1975 -1976వ సంవత్సరంలో పెట్రోల్‌పంపు బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థినుల సమ్మేళనం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. 47ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకున్న వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తమకు బోధించిన ఉపాధ్యాయులు అనంతలక్ష్మి సరోజన, స్నేహలత, శారదను సన్మానించారు. కార్యక్రమ నిర్వాహకురాలు గొడవర్తి మైథిలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

38 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం తరాలపల్లి గ్రామానికి చెందిన తరాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1985వ సంవత్సరంలో 7వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 38 ఏళ్ల ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ప్రధానోపాధ్యాయుడు ఏవీవీ చారి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యనభ్యసించి, సమాజంలో ఉన్నత పౌరులుగా నిలిచిన తన శిష్యులకు మళ్లీ కలుసుకోవడం ఆనందంగా, గర్వంగా ఉందని అన్నారు. అనంతరం నాటి హెచ్‌ఎం ఏవీవీ.చారి, ఉపాధ్యాయులు జనార్దన్‌రావు, కోటయ్యను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కాగా, నాటి మధుర జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకున్నారు.



హసన్‌పర్తి: సమ్మేళనంలో పాల్గొన్న జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు

హసన్‌పర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో..

హసన్‌పర్తి: హసన్‌పర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 1984 -85వ సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక బాలాజీ గార్డెన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకచోటుకు చేరుకుని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో వేదప్రకాష్, పావుశెట్టి శ్రీధర్, రాజారాం, గౌరిశెట్టి కృష్ణమూర్తి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు మూగ మహిళ అప్పగింత



కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న సఖి సిబ్బంది

వరంగల్: ఈనెల 20వ తేదీన వరంగల్ బస్టాండ్‌లో ఒంటరిగా ఉన్న మూగ మహిళను మిల్స్‌కాలనీ పోలీసులు చేరదీసి సఖి సెంటర్‌కు అప్పగించగా సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో వసతి కల్పించారు. సంగెం పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌తో ఈవిషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు.. 26వ తేదీన సఖి సెంటర్‌కు వచ్చినట్లు కౌన్సిలర్ రమాదేవి తెలిపారు. వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లారుగూడ వడ్డెరగూడెంకు చెందిన బానోతు పూలమ్మ(75)కు పక్షవాతం రావడంతో మాట పడిపోయింది. ఇంట్లోనే ఉంటున్న ఆమె నెల రోజుల క్రితం బయటకు వెళ్లి తప్పిపోయింది. దీంతో బంధువుల ఇళ్లల్లో, పక్కనే ఉన్న గ్రామాల్లో వెతికినా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే, చనిపోయిందని భావించిన పూలమ్మ మళ్లీ కనిపించడంతో ఆమె కొడుకులు, కోడళ్లు, బిడ్డ, అల్లుడు కన్నీళ్ల పర్యంతమై భావోద్వేగానికి గురి అయ్యారు. ఇన్ని రోజులు ఆశ్రయం కల్పించి క్షేమంగా చూసుకున్నందుకు సఖి సెంటర్ సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు.

ఏఎస్‌డబ్ల్యూఓను సస్పెండ్ చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు

హసన్‌పర్తి: కమలాపూర్ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్‌గా విధులు నిర్వహిస్తున్న మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఏఎస్‌డబ్ల్యూఓ లక్ష్మణ్ నాయక్‌ను సస్పెండ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హసన్‌పర్తిలోని ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ఎదుట ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ మాట్లాడుతూ సదరు మహిళను లక్ష్మణ్‌నాయక్ ఆరు నెలలుగా లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని వాపోయారు. ఈ విషయమై కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్, సహాయ కార్యదర్శి రవితేజ, జిల్లా సమితి సభ్యులు పూర్ణచందర్, రాజ్‌కుమార్, పవన్, వేల్పుల దీప్తి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణరంగ కార్మికులు ఐక్యంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌భాస్కర్

హన్మకొండ: భవన నిర్మాణ రంగంలోని వివిధ విభాగాల్లోని కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ సూచించారు. హనుమకొండ వడ్డెపల్లి చర్చి కూడలిలో సదాశివ సెంట్రింగ్ సలాక సంఘం కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు సంఘటితంగా ఉన్నప్పుడే వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు. కార్మికుల సంక్షేమానికి సర్కారు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, లిఫ్ట్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, సదాశివ సెంటింగ్ సలాక సంఘం అధ్యక్షుడు కల్వచర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి గుర్రం సదానందం, నాయకులు గుగులోతు యాకన్న, భూక్యా యాదగిరి, భూక్య శ్రీను, సిరికొండ భిక్షపతి, భూక్యా మోహన్, నాయకులు ఖండేరావు నర్సింహరావు, ఆకుల మధుకర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే విలువలు నేర్పాలి



ఉపాధ్యాయులతో రవీందర్

విద్యారణ్యపురి: చిన్నప్పటి నుంచే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని, నైతిక విలువలను పెంపొందించాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్ సూచించారు. శనివారం రాత్రి జరిగిన హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను నేర్పిస్తూ వారిలో దేశభక్తిని పెంపొందించాలన్నారు. చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించటంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా హనుమకొండలోని సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు విద్యతోపాటు ఆటలు, పాటలు, సంగీతం, నృత్యం, చెస్ లాంటి అంశాల్లో తర్ఫీదు ఇస్తే వాళ్లల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లు, సంగీత మాస్టర్ జయపాల్, క్లాసికల్ డ్యాన్స్ మాస్టర్ శివ, ఉపాధ్యాయులు వికాస్, సాయిప్రసన్న, గీత, సంతోష్, స్వర్ణకుమారి, రమ దివ్య, తదితరులు పాల్గొన్నారు. కాగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సీఎం కేసీఆర్ కప్ విజేత విజయోత్సవ ర్యాలీ



సంబరాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

కాజీపేట / కాజీపేట రూరల్ : సీఎం కేసీఆర్ చాంపియన్‌షిప్ ఫైనల్ పోటీలో 47వ డివిజన్ జట్టు విజేతగా నిలిచింది. ఈమేరకు జట్టు సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. కాజీపేట పట్టణంలో ఆదివారం సాయంత్రం క్రికెట్ జట్టుతో కలిసి బీఆర్‌ఎస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కార్పొరేటర్ సంకు నర్సింగ్‌తో కలిసి కార్యకర్తలు.. పురవీధుల్లో ట్రోఫీతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో జరిగిన సీఎం కేసీఆర్ చాంపియన్‌షిప్ ఫైనల్ పోటీలో 47వ డివిజన్ జట్టు విజేతగా నిలిచింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా ట్రోఫీని జట్టు సభ్యులు అందుకున్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ కమిటీ సభ్యుడు కాటపురం రాజు, నార్లగిరి రమేష్, దువ్వ కనకరాజ్, నయీం జుబేర్, గబ్బెట శ్రీనివాస్, కోండ్ర శంకర్, టోపి రాజు, రాబర్ట్ సెల్వ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ఐసీఏఐ బ్రాంచ్ చైర్మన్‌గా హరికృష్ణ

వరంగల్ చౌరస్తా: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) వరంగల్ బ్రాంచ్ చైర్మన్‌గా రాయబరపు హరికృష్ణ, కార్యదర్శిగా పూజారి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికై ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.

సమాచార హక్కు పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా కక్కెర్ల రవి



హన్మకొండ: జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా కక్కెర్ల రవిని నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ కన్నబోయిన ఉషారాణి తెలిపారు. ఈమేరకు కక్కెర్ల రవికి నియామక పత్రాన్ని అందించారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్‌గా రాంచంద్రారెడ్డి



హసన్‌పర్తి: వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఏరియా వరంగల్ కేబినెట్ డిప్యూటీ గవర్నర్‌గా హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారపల్లి రాంచంద్రారెడ్డి నియమితులయ్యారు. కేఎంసీ కళాశాల ఆవరణలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాంచంద్రారెడ్డిని నియమించారు. కాగా, తన నియామకానికి సహకరించిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులకు రాంచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తంగా

రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి



కాజీపేట: రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి అండగా నిలిచి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కోరారు. కాజీపేట 62వ డివిజన్ రహమత్‌నగర్ కాలనీ ప్రధాన రహదారిపై ప్రజల గోస – బీజేపీ భరోసా కార్నర్ సమావేశాన్ని ఆదివారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు భగవాన్‌దాస్ ఉపాధ్యాయ, కె.జీవన్ ప్రకాష్, చిర్ర నర్సింగ్‌గౌడ్, మదాసి ఖాసీం, పెసరు తిలక్‌కుమార్, ఎండి.చాంద్‌పాషా, ఆకుల శ్రీకాంత్, గందసిరి శ్రీకాంత్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

28వ డివిజన్‌లో 'ఇంటింటా కార్యక్రమం'

వరంగల్ చౌరస్తా: కార్పొరేటర్‌గా ఎన్నికై సుమారు రెండేళ్లు కావస్తున్నందున ప్రజల సమస్యలే పరిష్కారంగా ఇంటింటా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన తెలిపారు. ఈమేరకు వరంగల్‌లోని హంటర్‌రోడ్డులో ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు. చిన్న సమస్యలను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని, పెద్ద సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి శనివారం, ఆదివారాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గందె నవీన్, కొలిపాక శ్రీనాథ్, మర్రి రవీందర్, బోయిని రవిశంకర్ సింగ్, దయాసాగర్, నరసింహరెడ్డి, సిద్ది రాములు, వల్లబోజు శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

కౌటిల్య పాఠశాలలో సైన్స్ ఫెయిర్



విద్యార్థులు ప్రదర్శిస్తున్న ఎగ్జిబిట్లు

హన్మకొండ: హనుమకొండ వికాస్‌నగర్‌లోని కౌటిల్య పాఠశాలలో ఆదివారం సైన్స్ ఫెయిర్ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈమేరకు ఎగ్జిబిట్లను జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి పరిశీలించి మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి, పరిశోధనలపై వారు దృష్టి సారించడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు దోహదపడుతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాలిని, అశోక్, అంజనీదేవి, సుష్మ, రాధిక, ఫర్హానా పాల్గొన్నారు.

ప్రీతి కేసును పక్కదారి పట్టించే యత్నం



ఆర్టీఏ జంక్షన్‌లో రాస్తారోకో చేస్తున్న నాయకులు

హసన్‌పర్తి: డాక్టర్ ప్రీతి కేసును పక్కదారి పట్టించేందుకు కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోతు కిషన్‌నాయక్ అన్నారు. 56వ డివిజన్ గోపాలపురంలో ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ప్రీతి విషయమై జూనియర్ డాక్టర్లతో ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డిలు తప్పుడు ప్రకటనలు చేయిస్తూ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు.

చట్ట ప్రకారం న్యాయం చేయాలి

మామునూరు: డాక్టర్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని, మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని డీవైఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఆర్టీఏ జంక్షన్‌లో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదు

ఖిలా వరంగల్: డాక్టర్ ప్రీతి కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్.. మత విద్వేషాలను రెచ్చగొట్టడం సరికాదని సామాజిక కార్యకర్త ఎండి.ఫఖీ సూచించారు. వరంగల్ శంభునిపేటలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

నాణ్యమైన విద్యతోనే ఉజ్వల భవిష్యత్



బహుమతులు అందజేస్తున్న చీఫ్ విప్

వరంగల్: నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. వరంగల్ ఇస్లామియా కళాశాల మైదానంలో శనివారం రాత్రి జరిగిన బ్రెయిని స్టార్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన అనతి కాలంలోనే అనేక మంది తల్లిదండ్రుల నమ్మకాన్ని పాఠశాల గెలుచుకోవడం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేస్తున్న విషయాన్ని తెలుసుకొని పాఠశాల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వడుప్స హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాల సతీష్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ హన్నాన్, కమిటీ సభ్యులు ఎండి.ఖమరుద్దీన్, సైపుల్లాఖాలిద్ పాల్గొన్నారు.

కుల వృత్తులకు ప్రభుత్వం పెద్దపీట



కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ప్రకాశ్

కాజీపేట అర్బన్: సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల కులవృత్తులకు మహర్దశ లభిస్తోందని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. కడిపికొండ గ్రామంలో రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి బండా ప్రకాశ్ ఆదివారం శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లల పంపిణీ, సబ్సిడీ ద్వారా ద్విచక్ర వాహనాలు, టాటా ఏస్ వాహనాలను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, ముదిరాజ్ కులసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'సిటిజన్స్ యాక్ట్'పై అవగాహన కల్పించాలి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న సీనియర్ సిటిజన్లు

హన్మకొండ అర్బన్: సీనియర్ సిటిజన్ యాక్ట్‌పై జిల్లా స్థాయిలో ప్రజలకు మరింతగా అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితారెడ్డి, సీనియర్ సిటిజన్ చంద్రమౌళి, దేవాచారి, సరళ కోరారు. ఈమేరకు హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను వారు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ట్రిబ్యునల్ బెంచ్ కేసుల గురించి కలెక్టర్‌కు వివరించారు.

కరాటేలో ఎల్లాపురం వాసుల ప్రతిభ

హసన్‌పర్తి: వరంగల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన నేషనల్ కరాటే పోటీల్లో హసన్‌పర్తి మండలం ఎల్లాపురం గ్రామానికి చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. గ్రామానికి చెందిన రన్వీ, ఎస్.ప్రజ్ఞ, డి.హరీష్, ఫర్వేజ్‌లు ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు అందుకున్నారని కోచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఛోటేఖాన్ కరాటే స్పోర్ట్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగినట్లు చెప్పారు.

మ్యూజిక్ పోటీల్లో తేజస్విని సత్తా

వరంగల్: రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నెల్లూరులో సింహపురి మాయాజాల్ పేరుతో ఆదివారం నిర్వహించిన పోటీల్లో వరంగల్ ఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన పుట్ట తేజస్విని ప్రతిభ కనబర్చి మెడల్ సాధించింది. జూనియర్ విభాగంలో సిల్వర్‌మెడల్ గెలుపొందినట్లు ఆమె తల్లిదండ్రులు పుట్ట రాజేందర్, జానకి తెలిపారు.

లారీ ఓనర్‌పై దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి

ఖిలా వరంగల్: ఇసుక లారీ ఓనర్‌పై దాడి చేసిన వ్యక్తులను చట్టం ప్రకారం శిక్షించాలని కాకతీయ ఇసుక లారీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పి.రవికిషోర్, చుంచు రాజు, వేముల భాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలోని కాకతీయ ఇసుక లారీ వెల్ఫేర్ అసోసియేషన్ పార్కింగ్ ప్రాంగణంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముల్కల ప్రభాకర్‌రెడ్డి, దుర్గరాజు, సంపత్‌రావు, చంద్రశేఖర్‌రావు, బైరి సుధాకర్ రెడ్డి, సోమ్లు, శ్రీనివాస్ నాయుడు, వేణు, బానోతు రమేష్, మధుసూదన్, రాజు, రమేష్, కోటి, కిషోర్, పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

గోవులను కాపాడుకుందాం..

విద్యారణ్యపురి: గోవులను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతీఒక్కరిపై ఉందని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేయూ జంక్షన్ నుంచి చింతగట్టులోని మహర్షి గోషాల వరకు ఆదివారం సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులకు ఆహారం నిమిత్తం రూ.4 వేలను నిర్వాహకులకు అందించారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గోరక్షణే పర్యావరణ పరిరక్షణ అని, గోవుల పాలు మానవాళికి ఎంతో ఆరోగ్యదాయకమని పేర్కొన్నారు. గోవుల పేడను పంటలకు ఎరువుగా వినియోగించడం వలన అధిక దిగుబడి వస్తుందని అన్నారు. మహర్షి గోశాల యాజమాన్యం ఆయుర్వేద చికిత్స అందించడాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అనంత్, బాధ్యులు వేణుగోపాల్, చంద్రశేఖర్, జయప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

రాయ్‌పూర్ ప్లీనరీలో అయూబ్‌ఖాన్

వరంగల్: ప్రత్యేక ఆహ్వానం మేరకు చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సదస్సులో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పీసీసీ కార్యదర్శి మహ్మద్ అయూబ్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీఒక్కరు కష్టపడటమే కాకుండా బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చినట్లు అయూబ్ తెలిపారు.

పేరిణి నృత్యంపై ప్రధాని ప్రశంసలు

హన్మకొండ కల్చరల్ / హన్మకొండ: ఆదివారం జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో పేరిణి నృత్యంపై భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన పలువురు నృత్య కళాకారులు, పేరిణి కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ప్రధాని మోదీ.. పేరిణి నృత్య గురించి మాట్లాడటం, నృత్యం పూర్వ వైభవానికి పిలుపునివ్వడం గర్వంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. పేరిణి నృత్యంలో మొదటిసారిగా జాతీయ అవార్డు రాజ్‌కుమార్‌కు రావడం సంతోషంగా ఉందని జిల్లాకు చెందిన ప్రముఖ పేరిణి నాట్యాచార్యుడు గజ్జెల రంజిత్ పేర్కొన్నారు.

బాపూజీనగర్‌లో గ్యార్మీ షరీఫ్

కాజీపేట రూరల్: కడిపికొండ బ్రిడ్జి సమీపంలోని గ్యార్మీ షరీఫ్‌ను పురస్కరించుకొని ఆదివారం రాత్రి టైగర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉత్సవాలకు కాజీపేట దర్గా హజ్రత్ సయ్యద్‌షా అఫ్జల్ బియాబాని దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా, కాజీపేట ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి హాజరయ్యారు. టైగర్ యూత్ అధ్యక్షుడు ఎండి.ఇబ్రహీం, సత్తార్, జబ్బార్ పాల్గొన్నారు.